LV Prasad Eye Institute

**Press Release**

# హైదరాబాదులో కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ రిసోర్స్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎల్విపిఇఐ

- కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సివిఐ) ఉన్న పిల్లలకు ప్రత్యేక సౌకర్యం
- వైద్య పరీక్షలు, ప్రత్యేక దృష్టి అంచనాలు, మరియు ప్రత్యేక సివిఐ చొరవలు
- సివిఐ ప్రభావిత పిల్లలు మరియు వారి కుటుంబాలను సాధికారం చేయడానికి కొలంబస్ గ్లోబల్ సర్వీసెస్ ప్రై. లి. మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థల మధ్య ఒక సహకార కార్యక్రమం.

**హైదరాబాద్, నవంబర్ 1, 2023:** కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సివిఐ)తో పోరాడుతున్న పిల్లల జీవితాలను మెరుగుపరచే దిశలో ఒక బృహత్తరమైన పురోగతిలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ హైదరాబాద్‌లో తమ ప్రత్యేక 'కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ రిసోర్స్ సెంటర్' ప్రారంభాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నది. కొలంబస్ గ్లోబల్ సర్వీసెస్ ఇండియా ప్రై. లి. ఉదార మద్దతువలన సాధ్యమయిన, సివిఐతో ప్రభావితమయిన పిల్లలు మరియు కుటుంబాలు ఎదుర్కుంటున్న సవాళ్లను తగ్గించడం లక్ష్యంగా ఉన్న ఈ మార్గదర్శక కేంద్రం ఒక ఆశాకిరణంగా నిలుస్తున్నది.

సివిఐ ఒక మెదడు-ఆధారిత దృష్టి లోపం. ఇందులో కళ్ళు మామూలుగా పనిచేయవచ్చు, కానీ దృశ్య సమాచారాన్ని వివరించి, అర్థం చేసుకునే మెదడు సామర్థ్యం బలహీనపడుతుంది. దృష్టి వైకల్యాలున్న పిల్లలలో 30-40% ప్రపంచవ్యాప్తంగా పిల్లల దృష్టి వైకల్యానికి ప్రధాన కారణమయిన సివిఐతో ప్రభావితమవుతున్నారు. వారి జీవితాల సంక్లిష్టతను తీవ్రతరం చేస్తూ, ఈ పిల్లలలో 60-70% అదనపు వైకల్యాలతో కూడా పోరాడుతున్నారు. బిడ్డ అభ్యాసం, సామాజిక పరస్పర చర్యలు, మరియు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తూ, సివిఐ భారం శారీరిక పరిమితులను మించి విస్తరిస్తుంది.

ఎల్విపిఇఐలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ అధిపతి డా బ్యూలా క్రిస్టీ కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సివిఐ) ఉన్న వ్యక్తులకు త్వరిత జోక్యం మరియు అనుగుణంగా మద్దతు ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సమగ్రమైన మరియు వ్యక్తిగతీకరించిన విధానంతో కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ రిసోర్స్ సెంటర్ ఈ పిల్లలు ఎదుర్కొంటున్న బహుముఖ సవాళ్లను ఎలాగ పరిష్కరిస్తుందో ఆమె హైలైట్ చేసి చెప్పారు.

ఈ అద్భుతమైన సదుపాయం వైద్య పరీక్షలు, ప్రత్యేక దృష్టి అంచనాలు, మరియు దృష్టి చికిత్స, దృష్టి నైపుణ్యాల శిక్షణ, స్పీచ్ థెరపీవంటి ప్రత్యేక చొరవలు మరియు పిల్లలు మరియు వారి కుటుంబాలకు కౌన్సిలింగుతో సహా వివిధ సేవలను అందిస్తున్నది. అదనంగా, కేంద్రం గృహ వాతావరణంలో మార్పులు, ప్రోత్సాహక గ్రూప్ కార్యకలాపాలు,

తల్లితండ్రుల మద్దతు గ్రూపులు, మరియు స్వతంత్ర జీవన నైపుణ్యాల శిక్షణను అందిస్తుంది. ఇవన్నీ ఈ అద్భుతమైన పిల్లల జీవన నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా ఉన్నాయి.

**ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్** ఈ కార్యక్రమ విస్తార ప్రభావాన్ని నొక్కి చెప్తూ ఇలా అన్నారు, "సివిఐ ఉన్న పిల్లలు ప్రపంచాన్ని ఆత్మవిశ్వాసంతో, స్వతంత్రంగా ఎదుర్కొనే విధంగా శక్తివంతం చేయడం మా లక్ష్యం. వారి జీవితాలలో ఈ కార్యక్రమం తీసుకురాగల సానుకూల మార్పుపట్ల మేము ఉత్సాహంగా ఉన్నాము. వారి ఉదార మద్దతుకై కొలంబస్ గ్లోబల్ సర్వీసెస్ ప్రై లిమిటెడ్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము."

"ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ రిసోర్స్ సెంటరుకు మద్దతునివ్వడానికి మేము గర్వపడుతున్నాము. సివిఐతో ప్రభావితమైన పిల్లలు మరియు కుటుంబాల జీవితాలను మార్చడానికి ఆవిష్కరణ మరియు సంవేదనా శక్తిని మేము విశ్వసిస్తున్నాము. కలిసి, మేము మరింత ఉజ్వల మరియు సమగ్ర భవిష్యత్తును సృష్టించగలము," అన్నారు శ్రీ కపిల్ మిశ్రా, మేనేజింగ్ డైరెక్టర్, కొలంబస్ గ్లోబల్ సర్వీసెస్ ఇండియా ప్రై లి.

కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ రిసోర్స్ సెంటర్ ఒక సదుపాయంకంటే ఎక్కువైనది; ఇది ఒక ఆశ, సంవేదన మరియు ఆవిష్కరణల స్థానం. కొలంబస్ గ్లోబల్ స్థిరమైన మద్దతుతో ఈ కార్యక్రమం సివిఐవలన ప్రభావితమైన పిల్లలు మరియు కుటుంబాల జీవితాలలో ఒక గణనీయమైన మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 280+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 89 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.